## శ్రీ వేంకటేశ్వర పశువైద్య విశ్వ-విద్యాలయం

పశు పరిశోధనా స్థానం, లాంఫారం, గుంటూరు-522034, ఫోన్: +91-9010071387

# బహిరంగ వేలం ప్రకటన

F/55/2019 తేది:14.08.2024

పశు పరిశోధనా స్థానం వారి పశుగ్రాస క్షేత్రం నందు గల సుమారు 20 ఎకరాల చెరువులో ఒక సంవత్సరం చేపలు పెంచి పట్టుకొనుటకు ది:28.08.2024 ఉదయం 11:00 గంటలకు పశు పరిశోధనా స్థానంలో వేలం కమిటీ వారిచే వేలం నిర్వహించబడును. కావున ఆసక్తి కలవారు రూ.20,000.00 (అక్షరములా ఇరవై వేల రూపాయలు మాత్రమే) ధరావతును చెల్లించి వేలం పాటలో పాల్గొనవచ్చు. ఇతర వివరముల కొరకు పశు పరిశోధనా స్థానం, లాం ఫారం, గుంటూరు కార్యాలయంలో సంప్రదించగలరు లేదా యూనివర్సిటీ వెబ్ సైట్‌లో (www.svvu.edu.in) పొందగలరు.

సం/- ఆఫీసర్ ఇన్ ఛార్జ్

శ్రీ వేంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయం
**పశు పరిశోధనా స్థానం**

లాంఫారం
గుంటూరు -522034,ఆంధ్ర ప్రదేశ్
ఫోన్:+91-9010071387

## బహిరంగ వేలం ప్రకటన

**నోటిఫికేషన్ నెం. యఫ్ / 55 / 2019** **తేది: 16.08.2024**

ఇందు మూలముగా తెలియజేయునది ఏమనగా పశు పరిశోధనా స్థానం వారి పశుగ్రాస క్షేత్రం నందు గల సుమారు 20 ఎకరాల చెరువులో ఒక సంవత్సరం చేపలు పెంచి పట్టుకొనుటకు ది:28.08.2024 ఉదయం 11:00 గంటలకు ఈ దిగువ షరతులతో పశు పరిశోధనా స్థానంలో వేలం కమిటీ వారిచే వేలం నిర్వహిచబడును. కావున ఆసక్తి కలవారు వేలంలో పాల్గొనవచ్చు.

షరతులు:

1. వేలంలో పాల్గొనువారు వేలం పాటకు ముందుగా రూ. 20,000.00 (అక్షరములా ఇరవై వేల రూపాయలు మాత్రమే) ధరావత్తు పైకము ది: 28.08.2024 ఉదయం 10.00 గంటలలోపు చెల్లించవలెను.
2. ధరావత్తు పైకము చెల్లించిన వారిని మాత్రమే వేలం హాల్ లోనికి అనుమతించబడును.
3. వేలంలో నెగ్గిన వారు వేలం ముగిసిన వెంటనే పాట సొమ్ములో 25% చెల్లించవలెను. మిగిలిన మొత్తము పైకమును ది: 31.08.2024 సాయంత్రం 4.00 గంటల లోపు ఆఫీస్ నందు చెల్లించి రశీదు పొందగలరు. అలా చెల్లించని యెడల ధరావత్తు పైకము మరియు పాట రోజున కట్టిన 25% సొమ్ము తిరిగి ఇవ్వబడదు. పై పైకము రద్దు పరిచి తిరిగి వేలం నిర్వహించబడును.
4. వేలంలో నెగ్గని వారి ధరావత్తు పైకమును ది:28.08.2024 సాయంత్రం 4:00 గంటలకు తిరిగి చెల్లించబడును.
5. చెరువుకి పాట దారులే తమ సొంత ఖర్చులతో కాపలా ఏర్పాటు చేసుకొనవలెను. చెరువుకి కాపలా విషయములో ఈ కార్యాలయమునకు సంబంధం లేదు.
6. చెరువులో కనీస నీటిమట్టం నిర్వహించుట కొరకు, నీరు నింపుటకు పూర్తి హక్కులు పశు పరిశోధనా స్థానం, లాంఫారంకు ఉంటాయి.
7. చెరువు పరిసర ప్రాంతాలలో మరియు సాగు పొలాలలో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు చేయరాదు.
8. అనుమతి లేనిదే పశుగ్రాస క్షేత్రం లోనికి బయట వ్యక్తులు, వాహనాలు ప్రవేశం నిషిద్ధం, కనుక చెరువు నిర్వాహణములో ఏదైన పని కొరకు వర్కమెన్స్ ని చెరువు వద్దకు తీసుకువచ్చేటట్లైతే అగ్రానమిస్టు వారికి ముందస్తు సమాచారం ఇవ్వాలి, లేనిచో అనుమతి నిరాకరించబడును.
9. చెరువులో నీరు తోడుటకు పాట దారులకు ఎటువంటి హక్కులు ఉండవు.
10. చెరువులోని నీటిని పంటకి పెట్టుకొనే మరియు నీటి మీద పూర్తి హక్కులు పశు పరిశోధనా స్థానం కార్యాలయమునకు మాత్రమే ఉంటాయి.
11. పశు పరిశోధనా స్థానం కార్యాలయ అధికారులకి రాతపూర్వకమైన సమాచారం లేదా అనుమతి లేకుండా చెరువులో ఏ విధమైన రసాయనాలు కలుపరాదు.
12. పాట పూర్తి పైకము చెల్లించిన తరువాత మాత్రమే చెరువులో చేపలు వదులుకొనుటకు అనుమతించబడును.
13. పాట కాలము పూర్తి అయిన పిదప ఏ విధమైన కాలపరిమితి పొడిగింపు అభ్యర్ధనలు స్వీకరించబడవు.
14. వేలం పై తుది నిర్ణయం లేదా రద్దు చేయు సర్వ అధికారాలు వేలం కమిటీకి కలవు.

సం /-
ఆఫీసర్ ఇన్ ఛార్జ్
పశు పరిశోధనా స్థానం, లాంఫారం, గుంటూరు

నకలు-కు :

1. అగ్రానమి సెక్షన్, పశు పరిశోధనా స్థానం, లాం, గుంటూరు
2. సంయుక్త సంచాలకులు, మత్స్య శాఖ, గుంటూరు జిల్లా.
3. రైతు సేవ కేంద్రం -లాం, జొన్నలగడ్డ , తాడికొండ
4. పంచాయతీ కార్యాలయం -లాం, జొన్నలగడ్డ, తాడికొండ
5. మండల తహశీల్దార్ కార్యాలయం , తాడికొండ మండలం.
6. మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయం, తాడికొండ మండలం.
7. కృషి విజ్ఞాన కేంద్రం (శ్రీ వేంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయం), లాం, గుంటూరు.
8. ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం (ఆచార్య యన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం), లాం, గుంటూరు.
9. ఉద్యాన పరిశోధన స్థానం (డా|| వై. యస్. ఆర్. ఉద్యాన విశ్వవిద్యాలయం), లాం, గుంటూరు.
10. వేలం కమిటీ సభ్యులు.
11. నోటీసు బోర్డు.

****